క్లుప్తంగా

ఆదిత్యాలయానికి ఇన్వర్టర్ల వితరణ



వితరణ చేసిన ఇన్వర్టర్లు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణస్వామి వారి ఆలయానికి శ్రీకాకుళం నగరానికి చెందిన ప్రముఖ వైద్యులు శివప్రసాద్, సంపతిరావు శ్రీదేవి దంపతులు రూ.లక్ష విలువైన మూడు ఇన్వర్టర్లను వితరణ చేశారు. వీటిని ఆలయ అర్చకులు ఇప్పిలి సాందీప్‌శర్మ, జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్.చక్రవర్తిలకు బుధవారం అందజేశారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన భక్తురాలు ఎం.ఇందిర ఆన్‌లైన్‌లో ఆలయ అకౌంట్‌కు రూ.లక్ష విరాళాన్ని నిత్యాన్నదాన పథకానికి వినియోగించాలని కోరుతూ పంపించారని ఆలయ ఈవో వి.హరిసూర్యప్రకాష్ చెప్పారు.

యోగాతో ఒత్తిడి దూరం



యోగా తరగతులు జరుగుతున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: నిత్యం యోగా చేయడం ద్వారా ఒత్తిడిని జయించవచ్చునని ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా ప్రతినిధి డాక్టర్ కె.అమ్మన్నాయుడు అన్నారు. పెదపాడులోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యాలయంలో హ్యాపీనెస్ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుదర్శన క్రియతో పాటు ప్రాణాయామము, యోగా ధ్యానం, జ్ఞాన సూత్రాల అనుభవాలను యోగా సాధన చేయించడం వలన రోగ నిరోధక, జ్ఞాపకశక్తి, మానసిక ప్రశాంతత పొందవచ్చన్నారు. మీడియా కోఆర్డినేటర్ కె.ఎస్.ఎన్.మూర్తి మాట్లాడుతూ.. ఆనందం, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం లభిస్తుందన్నారు. యోగా తరగతులను రోజూ ఉదయం, సాయంత్రం పెద్దపాడులోని సెంటర్‌లో జరుగుతాయని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సెంటర్ టీచర్ దేసూళ సురేంద్ర తెలిపారు.

అయ్యప్పస్వామికి అభిషేకాలు



దీపాల వెలుగులో బలగ అయ్యప్పస్వామి

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళం ధర్మశాస్తా దేవాలయంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం సందర్భంగా స్వామికి ప్రత్యేక అభిషేకాలు జరిగాయి. పంచామృతాలతో అభిషేకాలు, సహస్ర నామార్చనలు జరిపించి స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. బలగలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామికి క్షీరాభిషేకాలు జరిగాయి. స్వామికి పంచామృతాభిషేకాల అనంతరం ప్రత్యేకంగా అలంకరణ చేశారు.

తాగునీటి బోరు ఏర్పాటు



బోరు తవ్వకం పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్

జి.సిగడాం: వాండ్రంగి పంచాయతీ చీడిపేట గ్రామ శ్మశాన వాటికలో బుధవారం తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. ఈ బోరును పంచాయతీ నిధులతో చేపట్టారు. సర్పంచ్ సాకేటి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి వడగా గౌరీశంకరరావు, వజ్రగడ తవుడు, వార్డు సభ్యులు ఉన్నారు.

శరవేగంగా ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు



మాట్లాడుతున్న ఎంపీడీఓ కృష్ణంరాజు

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు మంజూరు చేసిన ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లను శరవేగంగా చేపట్టాలని ఎంపీడీఓ కె.కృష్ణంరాజు, డిప్యూటీ తహసీల్దార్ ఎన్.నిర్మల సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ శాఖల సిబ్బందితో బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతీ సచివాలయంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ వేగంగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ఆకతాయిల ఆగడాలు!

- ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్న వైనం
- 80 అడుగుల రోడ్డులో సెంటర్ లైటింగ్ ధ్వంసం
- విద్యుత్ వైర్లు కలిపివేయడంతో చెలరేగిన మంటలు
- పొన్నాడ వంతనపై కూడా ఇదే పరిస్థితి



విద్యుత్ స్తంభం వద్ద చెలరేగిన మంటలు

శ్రీకాకుళం:

శ్రీకాకుళం నగరంలో కొందరు ఆకతాయులు రెచ్చిపోతున్నారు. ముఖ్యమంగా 80 అడుగుల రోడ్డు, పొన్నాడ వంతన ప్రాంతాల్లో అనాగరికంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. కొన్నెళ్లుగా ఈ ప్రాంతాలు ఆకతాయుల అసాంఘిక కార్యక్రమాలకు నిలయాలుగా ఉండేవి. మద్యం, గంజాయి తాగండంతో పాటు వ్యభిచారం విచ్చలవిడిగా జరిగేవి. ఇటీవల కాలంలో 80 అడుగులు రోడ్డులోను, పొన్నాడ వంతనపైనా వీధి దీపాల స్తంభాలకు రంగురంగుల అందం వచ్చేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గతంలో ఈ వీధి దీపాలను నిలిపేసి అసాంఘిక కార్యక్రమాలు కొనసాగించేవారు. తాజాగా ఏర్పాటు చేసిన రంగుల విద్యుత్ దీపాలకు ఒకే చోట స్విచ్ ఉంచడంతో వాటిని ఆర్పేందుకు వీలుకాక, రంగుల బల్బులను ఆకతాయులు ధ్వంసం చేశారు. అక్కడితో ఆగకుండా 80 అడుగుల రోడ్డులో కూడా విద్యుత్ వైర్లు కలిసిపోయాలా చేయడంతో మంగళవారం రాత్రి మంటలు చేలరేగాయి. స్తంభంలో ఉన్న విద్యుత్ పరికరాలు, వైర్లు పూర్తిగా కాలి బూడిదైయ్యాయి. ఈ మంటలను చూసిన స్తానికులు మున్సిపల్ అధికారులకు తెలియజేయడంతో పరిశీలించి పరిస్థితిని చక్కదిద్దారు. తమ అసాంఘిక కార్యక్రమాలకు విద్యుత్ వెలుగులు అడ్డుగా ఉన్నాయని, కొందరు ఆకతాయులు ప్రభుత్వ ఆస్తుల ధ్వంసానికి తెగ పడుతున్నారనే వ్యాఖ్యలు బహిరంగంగానే వినబడుతున్నాయి. పోలీసులు అధికారులు ఇప్పటికైనా ఆకతాయులుపై ప్రత్యేక దృష్టి సారించకుంటే, మరిన్ని అనార్థాలు జరుగుతాయనే ఆందోళన స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

ఆకతాయుల పనే

సెంటర్ లైటింగ్ ధ్వంసం ఆకతాయుల పనే. దీనిపై నిఘా ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తాం.

–సుగుణాకర్, మున్సిపల్ ఇంజినీర్

వివాదాస్పద స్థలాల పరిశీలిన



సూర్య స్కూల్ పక్కన ఉన్న వివాదస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీఓ రంగయ్య

రణస్థలం: మండలంలోని కొండములగాం పంచాయతీలోని ముక్తంపురం గ్రామ రెవెన్యూ పరిధిలో ఇటీవల రెండు వర్గాల మధ్య స్థల వివాదం కోట్లాటకు దారితీసింది. ఈ వివాదస్పద స్థలాన్ని శ్రీకాకుళం ఆర్డీఓ సీహెచ్ రంగయ్య బుధవారం పరిశీలించారు. వాస్తవ భూస్థితిని తహసీల్దార్‌ను అడిగి తీసుకున్నారు. అలాగే జే.ఆర్.పురంలోని సూర్య స్కూల్ పక్కన ఉన్న రోడ్డు వివాదంపై స్కూల్ యాజమాన్యం సోమవారం జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదు చేయడంతో ఆ స్థలాన్ని పరిశీలించారు. స్థానిక అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంచాయతీ అనుమతులు లేనిదే సొంత నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టవద్దని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇరువర్గీయులతో మాట్లాడి వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించాలని సూచించారు. తహసీల్దార్ ఎల్.రామారావు, ఆర్ఐ శ్రావణి, వీఆర్వో లుకలాపు అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు పెరగాలి



పీజీ క్లాస్‌లను పరిశీలిస్తున్న వీసీ రజని

ఎచ్చెర్ల క్యాంపస్: తరగతుల్లో విద్యార్థులు హాజరు పెరగాలని, క్లాస్ వర్క్ పక్కాగా జరగాలని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ కె.ఆర్.రజిని అన్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్ క్లాస్‌లను బుధవారం పరిశీలించారు. విద్యార్థులు తప్పనిసరిగా క్లాస్‌లకు హాజరుకావాలన్నారు. సెమిస్టర్ సిలబస్ మేరకు పాఠ్యాంశాల బోధన, మిడ్ సెమిస్టర్ పరీక్షలు నిర్వహణ జరగాలన్నారు. వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులు సకాలంలో క్లాస్‌లకు హాజరుకావాలన్నారు. అనంతరం రిజిస్ట్రార్ కార్యాలయాన్ని వీసీ పరిశీలించారు. ఫైళ్లు పెండింగ్ లేకుండా చూడాలని, ఉద్యోగులు సమయపాలన కచ్చితంగా పాటించాలన్నారు. రిజిస్ట్రార్ బిడ్డిక అడ్డయ్య ఉన్నారు.

సక్రమంగా కర్ణాటక బ్యాంక్ సేవలు



వేడుకల్లో బ్యాంకు సిబ్బంది

శ్రీకాకుళం అర్బన్: జిల్లాలో కర్ణాటక బ్యాంక్ ద్వారా సేవలు సక్రమంగా అందుతున్నాయని ఖాతాదారులు కొనియాడారు. కర్ణాటక బ్యాంక్ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా బుధవారం శ్రీకాకుళంలోని ఆ బ్యాంక్ బ్రాంచిలో వార్షికోత్సవ కేక్ కట్ చేసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ బ్రాంచి మేనేజర్ ఎస్.గురునాథరావు మాట్లాడుతూ.. బ్యాంక్ స్థాపించినప్పటి నుంచి ఖాతాదారుల సేవలే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు.

విలువలతో కూడిన విద్య అవసరం



విజేతలకు బహుమతులు అందజేస్తున్న సత్యసాయి సేవా సంస్థల సభ్యులు

హిరమండలం: నైతిక విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరముందని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు లింగరాజు మాస్టారు అన్నారు. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మండలంలోని పలు ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా స్థానిక కేజీబీవీ, అవలంగి, రామేశ్వర కళాశాల విద్యార్థులు నిలిచారు. వీరికి బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లింగరాజు మాస్టారు మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులు క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. అవలంగి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్లు అప్పలనాయుడు, వెంకటరావు, ప్రేమసాయి వృద్ధాశ్రమం కో ఆర్డినేటర్ సాయిబాబా, చంటి మాస్టారు, ఊణ్న వెంకటరమణ పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌పై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ప్రసన్నలత

టెక్కలి: మార్చి తొమ్మిదో తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై కక్షిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని టెక్కలి ఇన్‌చార్జి జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. రాజీ చేసుకోవడానికి అనుకూలమైన వివిధ కేసులపై దృష్టి సారించి ఆయా కక్షిదారులకు విముక్తి కలిగేలా చూడాలని సూచించారు. లోక్ అదాలత్‌లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్టు ఫీజును వాపసుగా ఇస్తామన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, ఏజీపీ జి.కృష్ణారావు, ఏపీపీ హరిప్రియ ఉన్నారు.

రూర్బన్ పనులు వేగవంతం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

సోంపేట: సోంపేట మండలంలో రూర్బన్ నిధులతో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయాలని రూర్బన్ క్లస్టర్ స్టేట్ కోఆర్డినేటర్ శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. సోంపేట మేజర్ పంచాయతీలో జరుగుతున్న పనులను మరోఅధికారి వినోద్‌కుమార్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. అనంతరం డివిజన్, మండలస్థాయి ఇంజినీరింగ్ అధికారులతో ఎంపీపీ నిమ్మన దాస్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూర్బన్ పనుల ప్రగతిపై సంతృప్తి వ్యక్తం చేశారు. మార్చిలోగా పనులు పూర్తిచేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. ఈ సందర్భంగా రూర్బన్ అధికారులను ఎంపీపీ నిమ్మన దాస్ దుశ్శాలువతో సన్మానించారు. సమావేశంలో ఎంపీడీవో బెందాళం వెంకటరమణ, పీఐయూ డీఈ రామకృష్ణ, జేఈ ధనుంజయ, పంచాయతీరాజ్ ఏఈ రమేష్, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, బుద్దాన శ్రీకృష్ణ, తామాడ శేఖర్ ఉన్నారు.

సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల గ్రామంలో గడపగడపకు నిధులు రూ.3 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డు పనులను ఎంపీపీ మొదలవలస చిరంజీవి బుధవారం ప్రారంభించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతాప్రమాణాలు పాటించాలన్నారు. ఇంజినీరింగ్ అధికారులు పనులను పర్యవేక్షించాలనిన్నారు. వైఎస్సార్ సీపీ నాయకుడు నేతింటి సత్యనారాయణ, సత్తారు గోపి పాల్గొన్నారు.

'ఆదిత్య'లో వార్షిక క్రీడలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న నాగేశ్వరరావు

టెక్కలి: క్రీడలతో మానసిక ఉల్లాసం మెరుగుపడుతుందని టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశా ల డైరెక్టర్ వి.వి.నాగేశ్వరరావు అన్నారు. కళాశాలలో 2కె24 వార్షిక క్రీడలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీయడమే కాకుండా మానసిక ఉల్లాసం కోసం క్రీడలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ వరకు క్రీడలు జరుగుతాయన్నారు. ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, డీన్‌లు డి.విజయ్ కుమార్, డి.ఆజాద్, బి.వి.రమణ, ఎం.మన్మథరావు, డి.శ్రీరాములు, యు.డి.ప్రసన్న, పీడీ లు పి.మురళీధర్, ఎస్.లక్ష్మణమూర్తి, టి.మురళీమోహన్, జె.తేజేశ్వరి పాల్గొన్నారు.

కులగణనతో సామాజిక న్యాయం



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

టెక్కలి: కులగణనతో సామాజిక న్యాయం జరుగుతుందని, రాష్ట్రం బాటలోనే దేశ వ్యాప్తంగా కుల గణన జరిగే విధంగా కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ అన్నారు. 'కులగణన –సామాజిక న్యాయం'అనే అంశంపై బుధవారం టెక్కలిలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులగణన వలన అన్ని వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం మాత్రం మత గణన చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో కె. దాలయ్య, టి.వైకుంఠరావు, పి.గణపతిరావు, కె.కుమారస్వామి, వై.గణపతిరావు, పి.ధర్మారావు, బి.శంకరరావు ఉన్నారు.

24 గంటలూ సరఫరా ఇవ్వండి



చక్రధర్‌బాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గ వ్యాప్తంగా 3 ఫేజ్ విద్యుత్‌ను 24 గంటలూ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని ఏపీ ట్రాన్స్‌కో ఎమ్‌డీ కేవీఎస్ చక్రధర్ బాబును ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ కోరారు. విజయవాడలోని విద్యుత్ సౌదా కార్యాలయంలో చక్రధరబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రస్తుతం 3 ఫేజ్ విద్యుత్ సరఫరా పనులు నియోజకవర్గంలో అక్కడక్కడ ప్రారంభమై స్థంబాలు వేస్తున్నారన్నారు. ఈ పనులు నియోజకవర్గ వ్యాప్తంగా 134 పంచాయతీల్లోని పూర్తిస్థాయిలో వేసి, శరవేగంగా పనులు జరిగేలా చూడాలని కోరారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట



ఎమ్మెల్యే కిరణ్ కుమార్

రణస్థలం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అన్ని వర్గాలకు అమోదయోగ్యంగా ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది పేదల సంక్షేమ బడ్జెట్ అన్నారు. మహిళలు, రైతులు, మత్స్యకారులు స్వయం సమృద్ధి సాధించారన్నారు. ఉచిత విద్యుత్, వైఎస్సార్ వ్యవసాయ పరీక్ష కేంద్రాలు, వైఎస్సార్ చేయూత, ఆసరా, ఫిషింగ్ హార్బర్‌ల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం కల్పించిందన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేద విద్యార్థి చక్కగా చదువుకునేందుకు విద్యకు అధికంగా నిధులు కేటాయించిందన్నారు. రూ.3,376 కోట్ల వ్యయంతో విద్యా కానుకను 47 లక్షల మందికి అందజేయడం జరిగిందన్నారు. ప్రతి గడపకూ సంక్షేమం అందించామన్నారు. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సముచితమైన స్థానం కల్పించారన్నారు.

రథసప్తమికి విశాఖ సీటి పోలీస్ కమిషనర్‌కు ఆహ్వానం



రవిశంకర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శంకరశర్మ, రవి తదితరులు

అరసవల్లి:ఈనెల 16వ తేదీన అరసవల్లిసూర్యనారాయణ స్వామి వారి జయంతి (రథసప్తమి) ఉత్సవానికి రావాలని కోరుతూ విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్‌కు బుధవారం ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈమేరకు ఆలయ ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, పాలకమండలి సభ్యులు మండవిల్లి రవి తదితరులు కమిషనర్‌ను తన కార్యాలయంలో కలిసి ఉత్సవ విశిష్టతను వివరించి ఆహ్వానించారు. దీనిపై కమిషనర్ రవిశంకర్ సానుకూలంగా స్పందించి తప్పనిసరిగా స్వామి వారిని దర్శించుకుంటానని తెలియజేశారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో బెహరా గిరి పట్నాయక్ తదితరులున్నారు.

ఐక్య పోరాటాలతోనే సమస్యల పరిష్కారం



రాజాం-పొందూరు ప్రధాన రహదారిలో పాదయాత్ర చేస్తున్న తెలగ సంక్షేమ సంఘం నాయకులు

జి.సిగడాం: ఐక్య పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని ఉత్తరాంధ్ర తెలగ సంక్షేమ సంఘం నాయకుడు పల్లంటి వెంకటరామారావు అన్నారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు చేపట్టిన తెలగ జాతి ఆత్మ గౌరవం యాత్ర బుధవారం జి.సిగడాం మండలానికి చేరుకుంది. వెలగాడ, దేవరవలస, జాడ, వెంకయ్యపేట, పెనసాం, నాగులవలస, మంగమ్మపేట తదితర గ్రామాల్లో యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సంతపురిటిలో వెంకటరామారావు మాట్లాడుతూ శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల్లో ఉన్న తెలగ కులస్తులను ఓసీ నుంచి బీసీ జాబితాలో చేర్చాలని, ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలగ సంఘం నాయకులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ డేపై అవగాహన



సరుబుజ్జిలి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు



పాతపట్నం: పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ-2 తిరుమలరావు, వైద్యులు

సరుబుజ్జిలి: ఈ నెల 9 డీవార్మింగ్ డే సందర్భంగా నులిపురుగుల మాత్రల పంపిణీ విధానంపై స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బందికి సరుబుజ్జిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సంతోష్‌కుమార్, సాహితి బుధవారం అవగాహన కల్పించారు. 66 అంగన్‌వాడీ, 55 ప్రభుత్వ పాఠశాలలు, 4 ప్రైవేట్ పాఠశాలల్లోని 5,514 మంది విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరించారు. ఎంపీడీఓ ఎం.రత్నం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పాతపట్నం: చిన్నారులకు నులిపురుగుల మాత్రలు వేయాలని బైదలాపురం, గంగువాడ పీహెచ్‌సీ వైద్యులు జి.సదాశివ, ఎస్.శివ అన్నారు. స్థానిక ఎమ్మార్సీ వద్ద జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ పోస్టర్‌ను ఎంఈవో-2 సీహెచ్ తిరుమలరావుతో కలిసి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యుడు సదాశివ మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండలంలోని 16,038 మంది విద్యార్థులకు ఆల్బెండ్‌జోల్ మాత్రలు పంపిణీ చేయనున్నామన్నారు. ఉపాధ్యాయులు, సీఆర్పీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఈ-క్రాప్ పరిశీలన



చొర్లంగిలో భూములను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ నూరల్ కమర్

హిరమండలం: మండలంలోని రైతులు ఈ-క్రాప్ (పంటల బీమా) నమోదు చేసుకున్నారా, లేదా అని టెక్కలి సబ్ కలెక్టర్ నూరల్ కమర్ పిండ్రువాడలో రబీ సాగును బుధవారం పరిశీలించారు. చర్లంగి పరిధిలోని నాలా (పన్ను) చెల్లించాల్సి స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం స్థానిక రెవెన్యూ అధికారులతో మండలంలో జరుగుతున్న భూ సర్వేపై చర్చించారు. భూ సర్వే పారదర్శకంగా చేయాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బందికి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలకు చెక్ చెప్పేందుకు ప్రభుత్వం సమగ్ర సర్వే చేపడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఎటువంటి విమర్శలు రాకుండా పారదర్శకంగా సర్వే చేపట్టాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సహాయ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఉప తహసీల్దార్ వెంకటరమణ, ఆర్ఐ, సర్వేయర్, వీఆర్వోలు పాల్గొన్నారు.

లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం

పలాస: సమాజంలో లింగ నిర్ధారణ చట్టరీత్యా నేర మని డిప్యూటీ డీఎంహెచ్‌వో జె.సూర్యనారాయణ అన్నారు. పలాస ఆర్డీవో కార్యాలయంలో బుధవా రం పీడీపీఎన్‌డీటీ–1994 చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ ఎం.ప్రసాదరావు మాట్లాడుతూ.. లింగనిర్ధారణ చట్టరీత్యా నేరమని, ఆడ, మగ నిష్పత్తిని అందరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. శారీరక, మానసిక హింస చేయరాదన్నారు. కార్యక్రమంలో డాక్టరు తమ్మినేని పాపి నాయుడు, జె.సూర్యనారాయణ, ఎస్సై ఎం.వెంకటరావు, డాక్టరు బి.గౌతమి, గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు, వి.సురేష్‌కుమార్, వెంకటేశ్వ ర్లు, రుషికేశ్వరరావు, సీతారామ్మూర్తి, బెందాల శివప్రసాద్ ఉన్నారు.